## వీలైతే లూటీ.. దొరికితే బుజ్జగింపులు



2లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 20 అక్టోబరు, 2025 | పేజీలు : 04

# దీపావళి పండుగ రోజు 'దీపాలు' ఎందుకు వెలిగిస్తారు?

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు సంబంధించి అనేక పురాణ కథలు ఉన్నాయి. నరకాసురుడిని శ్రీకృష్ణుడు సంహరించడం, రావణ సంహారం తరువాత శ్రీరాముడు అయోధ్యకు తిరిగి రావడం, లక్ష్మీ దేవి ఆవిర్భావం. పాండవులు అజ్ఞాతవాసం నుంచి పునరాగమనం ఇవన్నీ కూడా దీపావళి పండుగతో ముడిపడి ఉన్నవే! దీపావళి ప్రధానంగా దీపాల పండుగ! ఈ రోజు దీపాన్ని లక్ష్మీ దేవిగా భావించి పూజించడం సంప్రదాయం. అందుకే దీపావళి పండుగ విశిష్టతను ఈ కథనంలో తెలుసుకుందాం.

### దీపావళి ఎంతో ప్రత్యేకం!

భారతీయ సంస్కృతిలో దీపావళి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. లోక కంటకుడైన నరకాసురుణ్ణి శ్రీకృష్ణుడు సత్యభామ సమేతంగా సంహరిస్తాడు. నరకుని పీడ విరగడైనందుకు సకల జనులు సంతోషంతో నరక చతుర్దశి రోజు దీపాలు వెలిగించి, బాణాసంచా మహోత్సవం జరిపారని, ఆనాటి నుంచి నరక చతుర్దశి, దీపావళి పండుగలు జరుపుకోవడం ఆన వాయితీగా వస్తుందని హరివంశంలో వివరించి ఉంది. అలాగే నరకాసుర సంహారం గురించి శ్రీమద్భాగవతంలోని విష్ణు పురాణంలో కూడా వివరించి ఉంది.

నరక చతుర్దశి రోజు అభ్యంగన స్నానం ఎందుకు ఆచరించాలి? ఆశ్వయుజ బహుళ చతుర్దశి నాటి రాత్రి రెండో జాములో నరకాసురుని సంహారం జరిగింది కాబట్టి మూడో జాములో అభ్యంగన స్నానం ఆచరిస్తే నరక బాధలు ఉండవని శాస్త్ర వచనం. అందుకే నరక చతుర్దశి రోజు సూర్యోదయానికి ముందుగానే నువ్వుల నూనెతో అభ్యంగన స్నానం ఆచరిస్తారు. ఈ రోజున నువ్వుల నూనెలో లక్ష్మీ దేవి ఉంటుంది. అందుకే ఈ రోజు శరీరానికి నువ్వుల నూనె రాసుకోవడం వల్ల లక్ష్మీ దేవి అనుగ్రహం కలుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో నరక చతుర్దశి రోజు గంగా స్నానం ఆచరిస్తారు.

### దీపారాధన ప్రాశస్త్యం

నరక చతుర్దశి, దీపావళి రోజు చేసే దీపారాధనకు ఎంతో విశిష్టత ఉంది. 'నరక' అనే శబ్దానికి యమలోకం అనే అర్థమని, అందుకే నరక విముక్తికై యమధర్మరాజు అనుగ్రహం కోసం యమదీపాలు పెట్టి, పూజించాలని వ్రత చూడామణిలో వివరించి ఉంది. 'యమయా ధర్మరాజాయ మృత్యువే చాంతకాయచ' అని పురాణాలు పేర్కొంటున్నాయి. అంటే జనులందరికి నరక బాధలు లేకుండా చేయడమే దీపావళి ఆంతర్యం అని అర్థం. ఇంతటి పౌరాణిక ప్రాశస్త్యాన్ని, ఆధ్యాత్మిక ఆంతర్యాన్ని కలిగి ఉన్న ఈ నరక చతుర్దశిని శాస్త్రంలో చెప్పినట్లుగా తప్పకుండా జరుపుకోవాలి.



### దీపలక్ష్మీ నమోస్తుతే!

దీపావళి అంటేనే లక్ష్మీ దేవి పూజ. ఇతర రోజుల్లో లక్ష్మీ దేవి అనుగ్రహం కోసం దీపాలు వెలిగిస్తే దీపావళి రోజు మాత్రం దీపాన్నే లక్ష్మీ దేవిగా భావించి పూజిస్తాం. నరకాసుర సంహారం అనంతరం అమావాస్య రోజు దీపాలు వెలిగించి దీపావళి పండుగ చేసుకోవడం సంప్రదాయం. దీపం నిత్యచైతన్యానికి ప్రతిరూపం.

### దీపమే లక్ష్మీ స్వరూపం

దీపాన్ని లక్ష్మీ స్వరూపంగా భావించి పూజించడం హిందూ సంప్రదాయం. 'లక్ష్మీ' అనే నామానికి కాంతి, శోభ, కళ, ఐశ్వర్యం అనే అర్థాలున్నాయి. ఈ నాలుగింటి సమాహారం స్వరూపమైన లక్ష్మీ దేవిని ఆరాధించే పండుగే దీపావళి. వైదిక మహర్షులు రచించిన శ్రీసూక్తం ప్రకారం లక్ష్మీ దేవి సుఖాలకు అలవాలమని తెలుస్తోంది. అందుకే దీపావళి రోజు లక్ష్మీ దేవిని ఆరాధిస్తారు.

### ధనలక్ష్మి పూజ ఇందుకే!

దీపావళి రోజు ధనలక్ష్మిని పూజిస్తే దారిద్ర్యం నుంచి ఉపశమనం కలుగుతుంది. లక్ష్మి ఉన్న చోట ఐశ్వర్యం ఉంటుంది. ఏడాది మొత్తం ధనానికి లోటు లేకుండా ఉండాలని దీపావళి రోజు ధనలక్ష్మిని పూజిస్తారు.

### ధనలక్ష్మి స్థిర నివాసం ఉండాలంటే!

దీపావళి రోజు ధనలక్ష్మిని పూజిస్తే సరిపోదు! ధనలక్ష్మి స్థిరంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. ముఖ్యంగా భార్యాభర్తలు అన్యోన్యంగా ఉన్న చోటే ధనలక్ష్మి స్థిర నివాసం ఏర్పరచుకుంటుంది. పరిశుభ్రమైన చోట, అతిథులకు ఆదరణ ఉన్న చోట, సత్యాన్ని పలికే చోట, ధర్మానికి పెద్ద పీట వేసే చోట, కలహాలు లేని ఇంట మాత్రమే ధనలక్ష్మి స్థిరంగా నివసిస్తుంది. అలాగే గోమాతను పూజించే ఇంట, తులసిని పూజించే ఇంట కూడా లక్ష్మీ దేవి నివసిస్తుంది.

### లక్ష్మీ దేవి కృపతోనే ఇవి సాధ్యం!

శ్రీదేవి కరుణ పరిపూర్ణంగా ఉంటే ధనం, పదవి, ఐశ్వర్యం, కీర్తి, సంతానం కలుగుతాయని విశ్వాసం. ఈ దీపావళి రోజు మనం కూడా లక్ష్మీ దేవిని పూజిద్దాం. దీపలక్ష్మిని స్వాగతిద్దాం. అష్టైశ్వర్యాలు పొందుదాం. ఓం శ్రీ మహాలక్ష్మీ ద్యై నమః

# మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలి

**యువత ను క్రీడల వైపు నడిపించాలి**

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి**

**బిజెపి సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎంబటి నవీన్**



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో నిరూపంగా ఉన్నా భూములు ఎన్నో ఉన్నవి వాటిని రెవెన్యూ అధికారులు వెలికి తీయాలి. ఆ భూములను క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలి అని బీజేపీ మండల మీడియా ఇంచార్జి ఎంబటి నవీన్ అన్నారు. హైదరాబాదులో ఒక ఆటో డ్రైవర్ కొడుకు మహమ్మద్ సిరాజ్ నేడు డిఎస్పి గా క్రీడా కోట ద్వారా ఉద్యోగాన్ని సాధించాడు. అదేవిధంగా అతని ఆదర్శంగా తీసుకొని గ్రామీణ యువత క్రీడలను నమ్ముకొని ఉద్యోగాలు సంపాదించే విధంగా యువత ఆలోచనను మత్తు నుండి మంచి భవిష్యత్తు లక్ష్యం వైపు నడిపించే విధంగా ప్రభుత్వ విధానాలు ఆలోచనలు మెరుగుపడాలి అన్నిమండల కేంద్రాలతో పాటు గ్రామ క్షేత్రస్థాయిలలో కూడా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి.

**పోలీసుల సేవలు ప్రశంసనీయం**

జిల్లా ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా యువతను ఎంతో ప్రభావితం చేసింది. మత్తు నుండి మార్పు వైపు నడిపించింది. విజయవంతమైంది కానీ ఈ మధ్యకాలంలో గంజాయి తరలింపు వార్తలను చూస్తున్న నేపథ్యంలో మళ్లీ సే నోటు డ్రగ్స్ క్యాంపియన్ కొనసాగిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. స్థానిక యువతను క్రీడల వైపు మళ్ళించి ఈ కార్యక్రమానికి సార్థకత తీసుకువచ్చే విధంగా పోలీసులు కూడా స్థానిక క్రీడాకారులతో చర్చించి వారికి అవసరమైన క్రీడా ప్రాంగణాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి సోషల్ మీడియా ఇంచార్జి ఎంబటి నవీన్ ప్రభుత్వాన్ని కోరారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**పైళ్ల గణపతిరెడ్డి**




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికుల పొట్ట గొట్టొద్దని, ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ పంచాయితి కార్మికులకు ఒరిగిందేమి లేదని సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్దం కావాలని గ్రామ పంచాయితి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని సింగరాజుపల్లిలోని తుమ్మ గార్డెన్స్‌లో మహాసభ ప్రారంభ సూచికగా సీఐటీయూ పథకావిష్కరణలు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న చేశారు. అనంతరం జరిగిన మహాసభకు ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయితి ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్, ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్నారన్నారు. వారి వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత పెంపు, ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రం, 21 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కన్వీనర్ యాదయ్య, నాయకులు రమేష్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టపాకాయల అమ్మకానికి అనుమతి తప్పనిసరి : ఎస్ఐ



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండల కేంద్రంలో దీపావళి పండుగకు సంబందించి ఎవరైనా టపాసులు అమ్మదలుచుకుంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల ఎస్ఐ అచ్చ కమలాకర్ తెలిపారు ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ మండల ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు పటాసులు దుకాణాలు పెట్టి అమ్మదలుచుకుంటే సంబంధిత మండల శాఖ అధికారుల నుండి అనుమతి పొంది టపాకాయలు అమ్ముకోవాలని అయన సూచించారు అలా కాకుండా అనుమతులు లేకుండా టపాకాయలను అక్రమంగా అమ్మిన యెడల అట్టి వారిపై శాఖ పరమైన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చారించారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని దాసన్నగూడెంకు చెందిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు) తల్లి సత్తమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి వై కుమార్‌గౌడ్ ఆదివారం పలువురు నాయకులతో కలిసి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో మాజీ జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గూడ కిరణ్‌కుమార్, లోకుంట్ల సృజన్, సుభాన్, బాబు, పాల్గొన్నారు.

## మోటార్ వెహికిల్ యాక్ట్–2019ను వెంటనే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/జనగామ :** కేంద్ర బీజేపి ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వెహికిల్ చట్టం2020ను వెంటనే రద్దు చేయాలని ఏఐఆర్‌టీబ్ల్యూఫ్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన యూనియన్ రెండవ మహాసభకు బడిద ప్రశాంత్ అధ్యక్షత వహించగా శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ కేంద్ర బీజేపి ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వెహికిల్ చట్టంతో రోడ్డు ప్రమాదాలు తగ్గలేదని ఇంకా పెరిగాయన్నారు. బహులజాతి కంపెనీల జేబులు నింపడానికి మోటార్ వెహికిల్ చట్టం తెచ్చిందని విమర్శించారు. డ్రైవర్ మరణిస్తే రూ.5లక్షల పరిహారం ఇవ్వవలిసి ఉండగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిహారాలు ఇవ్వడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం 15 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజేందర్, కోశాధికారిగా మహేందర్, తదితరులను ఎన్నుకున్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని, ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని, రూ.12వేలు ఇవ్వాలని, తదితర సమస్యల పరిష్కారానికి తీర్మాణాలు చేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన పెద్ది



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆకుల రాము లుయాదమ్మ కుమరుడు ఆకుల రాజశేఖర్‌సుమ దంపతుల కుమార్తె ఆకుల నక్షత్ర, చైత్ర చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పీఏసీఎస్ డైరక్టర్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వారి వెంట కారుపోతుల యాదయ్య, రమేష్, సత్యనారాయణ, యాకన్న, శ్రీనివాస్, మధు, రమేష్, శేఖర్, యాకస్వామి, యాదయ్య, ఆకుల యాదయ్య, తదితరులున్నారు.

## వీలైతే లూటీ.. దొరికితే బుజ్జగింపులు

**ప్రజాపక్షం/మల్హర్:** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్‌పి పెట్రోల్ బంకులో ఆది నుంచి అదే దోపిడీ అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పెట్రోలు, డీజిల్ కోసం వచ్చే వినియోగదారులను గమనించి లూటీ చేయడం దొరికితే అయ్యో పొరపాటు జరిగింది. ఇంకోసారి ఇలా జరగదు అంటు బుకాయింపు, బుజ్జగింపులతో మభ్యపెడుతు గుట్టు చప్పుడు కాకుండా హెచ్‌పి పెట్రోలు బంకు దోపిడీ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ బంక్ ప్రారంభం నుండి ఇలాగే కొనసాగితున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులు ఇంత పెద్ద ఎత్తున దోపిడీకి గురవుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేమి వల్ల ఈ తతంగం అంతా కొనసాగుతు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా.. లేక వారి కనుసన్నల్లోనే ఇది జరిగుతుందా అనేది మాత్రం తీసుకునే చర్యలతో రుజుకానున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. కాగా శనివారం తాడిచెర్ల గ్రామానికి చెందిన వినియోగదారుడు బంక్ సిబ్బంది చేసిన మోసాన్ని గమనించి గట్టిగా నిలదీయగా గన్ ట్యాపరింగ్ వ్యవహారం బట్ట బయలై పలు పత్రికల్లో ప్రచురణ కావాడంతో అనేక మంది వినియోగదారులు విశేషంగా స్పందించారు. తమకు ఇలాగే జరిగిందని సిబ్బందిని ప్రశ్నించగా బుజ్జగింపులతో సద్దుమనిగించి చేతులు దులుపుకున్నారని పలువురు తెలుపుతున్నారు. వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్న సంఘటన విషయం బయటకు రావడంతో బంకు యజమాని ఊరికి సేవా చేయాలనే దృక్పథంతో రూ కోటి రూపాయలతో బంక్ పెట్టాను. ఓ స్వచ్ఛంద సంస్థతో జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశా అని కొత్త పల్లవి ఎత్తుకోవడం కొసమెరుపు. ఏదేమైనా ఈ వ్యవహారం పై హెచ్‌పి పెట్రోలియం సేల్స్ అధికారులు, జిల్లా పౌర సరఫరాల అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తిసుకోవాలని వినియోగదారులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ హామీలను నెరవేర్చాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్ర భుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలపై ఈనెల 21న చేపట్టే ఛలో హైధరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంజిరావు, దండయ్య, మార్కండేయ, మహేందర్, రాజు, కొమరుమల్లు, సీతారాములు, రమేష్, వెంకన్న, సోమయ్య, మహేందర్, నలమాస రమేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల కార్తీక వన భోజనాలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :**నవంబర్ 16న నిర్వహించే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల కార్తీక వన భోజనాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు పిలుపునిచ్చారు.ఆదివారం సురేష్ హాండీ క్రాఫ్ట్స్ ముందు కార్తీక వన భోజనాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెందోట సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్తీక వన భోజనాల కరపత్రాలను ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ వరంగల్ రంగశాయిపేట మై మాస్టర్ స్కూల్ వెనుక ప్రాంతంలో ఉన్న మామిడి తోటలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల కార్తీక వన భోజనాల కార్యక్రమం నవంబర్ 16న నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో వేలాది మంది విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మీయులు కుటుంబాలతో సహ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా), ఓరుగల్లు విశ్వ బ్రాహ్మణ డాక్టర్స్ అసోసియేషన్,ఓరుగల్లు విశ్వ బ్రాహ్మణ అడ్వకేట్స్ అసోసియేషన్, ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ అర్చక పౌరోహిత సంఘం,ఖిలా వరంగల్ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ పరపతి సంఘం,శంభుని పేట విశ్వకర్మ యజ్ఞ కమిటీ, తదితర విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మల కార్తీక వన భోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్వహణ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ అదే రోజు ఉదయం 8 గంటలకు సమాజ మార్గదర్శి, కాలజ్ఞాన తత్వాలు బోధించి సర్వధర్మ సమభావన చాటిన మహనీయులు శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి,గోవింద మాంబల కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు.మహిళలకు, పిల్లలకు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు 20242025 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతి విద్యార్థినీ విద్యార్థులకు విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ఆధ్వర్యంలో నగదు పారితోషకాలు అందించనున్నట్లు బాధ్యులు తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమంలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఉన్న సమస్త విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులు,రాష్ట్ర జిల్లా సంఘాల నాయకులు తదితరులు వేలాదిగా పాల్గొని పై కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ కన్వీనర్లు అలుగోజు కృష్ణమూర్తి,వీణవంక సదానందం,తూముగంటి హరినాద్,బండ్లోజు నరసింహచారి,శ్రీరామోజు నాగరాజా రావు,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,శ్రీ రామోజు నాగ సోమేశ్వరాచారి,మండలోజు జగన్,సిద్దోజు వీరన్న,డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య,ఆకోజు సురేందర్ రావు,పానుగంటి శ్రీధర్,మహారాజ భరత్,తుమ్మెనేపల్లి రవీంద్రా చారి, కొత్తగట్టు బ్రహ్మం, పొలోజు భాస్కరా చారి,కొక్కొండ రాధాకృష్ణ,మహేశ్వరం బిక్షపతి,తంగెళ్ళ పల్లి శ్రీనివాస్,పంచనాల శ్రీధర్,కొండోజు సతీష్, శ్రీపాద శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర స్వామి మాస కళ్యాణం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మ వారి ఆలయంలో ఆదివారం చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, నాగరాజు, సూపరిండెంట్ వెంకటయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మెట్టుగుట్ట రామాలయంలో మాస శివరాత్రి పూజలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ నగరంలోని అతి ప్రాచీనమైన దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం మాస శివరాత్రిని పురస్కరించుకొని శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి వారికి ప్రాతఃకాల మహాన్యాయ పూర్వక రుద్రాభిషేకం, యాగశాలలో గణపతి హోమం, రుద్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని అభిషేకం, హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం కార్యనిర్వహణాధికారి రామల సునీత, రామాలయం కార్యనిర్వహణాధికారి ఎస్ సత్యనారాయణల ఆధ్వర్యంలో జరిగింది. అర్చకులు రాగిచేడు అభిలాషశర్మ, పరాశరం విష్ణువర్దనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ములుగు జిల్లా కలెక్టర్ దంపతులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సోమవారం నుండి కార్తీకమాసం ప్రారంభం కానుండడంతో కార్తీక మాసం నెల రోజులు తమ గోత్ర నామాలతో నిత్య పూజ చేయించదలచిన భక్తులు దేవస్థాన బుకింగ్ కౌంటర్‌లో సంప్రదించి,తగురుసుముచెల్లించితమ గోత్ర నామాలు నమోదు చేయించాలని కార్యనిర్వహణాధికారిఈసందర్భంగాతెలిపా రు.

# హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలి

జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గొల్లకురుమల, గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయాని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడబోయిన లింగయ్య హాజరై మాట్లాడుతూ మన సంఘం పోరాట ఫలితంగా గొర్రెలకు, మేకలకు సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు పంపిణీ చేస్తున్నారన్నారు. గత రెండు సంవత్సరాలుగా నటుల మందు పంపిణీ చేయకుండా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. స్థానిక వెటర్నరీ హాస్పిటల్ లో సరైన మందులు లేక మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రామాలలో సరైన వెటర్నరీ సిబ్బంది లేక మూగజీవాలకు సకాలంలో వైద్యం అందక మూగజీవాలు చనిపోతున్నాయని, మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గొల్లకురుమలు దేశ సంపదను పెంచడంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, మాంస ఉత్పత్తుల్లో, భూసారము పెంచడంలో గొర్రెలు, మేకల పెంపకం దారులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా రెండు లక్ష రూపాయలు నగదు బదిలీ చేస్తానని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని మండిపడ్డారు. ప్రమాదంలో చనిపోయిన గొల్లకురుమలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, మూగజీవాలకు సరిపడు మందులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌ఎల్‌ఎం స్కీం ద్వారా గొల్లకురుమలకు ఎలాంటి షరతులు లేకుండా లబ్ధి చేకూర్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హక్కులకై గొల్లకురుమలు వృత్తి దారులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, రాజులపాటి సూరయ్య, జక్క రవి, పేర్ల రాజకుమార్, నాంచారి కుమారస్వామి, బుస రాజు, జక్క వెంకన్న, బోయిని నాగరాజు, గజ్జి కుమారి, గాదం సమ్మయ్య, నాన్నబోయిన కొమురయ్య తదితరులుపాల్గొన్నారు.

# విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో బిసి రిజర్వేషన్లు పెంచాలి

ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొంకూరి రాజు



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాలు బిసి ప్రజల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంపుదల డిమాండ్ తో అన్ని వర్గాల ప్రజలు ఉమ్మడిగా చేస్తున్న పోరాటాలు సుదీర్ఘకాలం కొనసాగి పార్లమెంటును స్తంభించే వరకు ఈ ప్రజా పోరాటం కొనసాగాలని, ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు. ఆనాడు మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడం కోసం మాన్యశ్రీ కాన్సీరామ్ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించి 48 రోజులపాటు ఢిల్లీ కేంద్రంగా మండల కమిషన్ సిఫార్సులు అమలు చేస్తారా లేదా ప్రధాని పీఠాన్ని ఖాళీ చేస్తారా అని, నినదిస్తూ గర్జిస్తూ పార్లమెంటును స్తంభింప చేసేంతవరకు పోరాటం చేసి బిసి రిజర్వేషన్లు అమలు చేయించారు అని అన్నారు. ఈ స్ఫూర్తితోనే తెలంగాణలో సబ్బండ వర్గాలు ఉమ్మడిగా ప్రజా ఐక్య ఉద్యమాలు పార్లమెంటును స్తంభింపచేసేంతవరకు కొనసాగాలన్నారు. అన్ని రాజకీయ పార్టీల స్వార్థపూరిత కుట్రలను బిసిప్రజలు గమనించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రక్రియ ద్వారా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ చట్టం చేసి దీనికి రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు. బిసిలకు పెంచిన రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో అమలు జరిగేలా పకడ్బందీ చట్టం చేయాలన్నారు. దీనికోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు సబ్బండ వర్గాలు ఉమ్మడి ఐక్య ఉద్యమాలు చేసి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి లక్ష్యాన్ని సాధించేలా ఉద్యమాలు కొనసాగించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## గజ్వేల్ పద్మశాలి సంఘం ఎన్నికలు

అధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లిబొత్తుల దేవదాసు

**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా జరిగిన పద్మశాలి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా బొల్లిబొత్తుల దేవదాస్ (655) ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కోట కిషోర్ (649), ప్రధాన కార్యదర్శిగా గాడిపల్లి ఎల్లంరాజు (652), కోశాధికారిగా హనుమాన్ దాస్ (684), జాయింట్ సెక్రటరీగా పాశుకంటి శ్రీనివాస్ (582) ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది తలకొక్కుల రాజు గెలుపు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో విజేతలు ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

## దీపావళి సంబరాలను జాగ్రత్తగా జరుపుకోవాలి

బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల ప్రజలు దీపావళి సంబురాలను జాగ్రత్తగా జరుపుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చీకట్లను తొలగించి వెలుగును అందించే పండగ దీపావళి అని, మండల ప్రజలందరికి దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పిల్ల పాపలతో, తల్లిదండ్రులతో ఆనందంగా గడుపుతూ సురక్షితంగా జరుపుకోవాలని కోరారు. బాణాసంచా కాలుస్తూ అగ్ని ప్రమాదాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలను చాలా దూరంగా ఉండేవిధంగా తల్లిదండ్రులకు సూచించారు.

## పూజా స్టోర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ వినాయకులు సెగ్గెం దినేష్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీమంజునాథ పూజా స్టోర్‌ను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ కటకం జనార్ధన్, నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నా రు.

## శంకర్ కుటుంబ సభ్యులకు కాళీ ప్రసాద్ రావు పరామర్శ

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని నీరుకుల్లా గ్రామం మాజీ ఎంపీటీసి మానగాని శంకర్ అమ్మ మానగాని సమ్మక్క ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి శంకర్ కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు, కొలగాని సుధాకర్, బలవంతుల శ్రీకాంత్ , ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

## విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఏర్పాటు



**ప్రజాపక్షం/వెంకటపూర్ :** విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ములుగు భూపాలపల్లి రెండు జిల్లాల అధ్యక్షులు దేవరాయలు అనుమతి తో ములుగు జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ ప్రవీణ్ సంయోజక్ రాజశేఖర్ ఆధ్వర్యం లో వెంకటాపూర్ విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఆమోదించడం జరిగింది. అధ్యక్షులుగా పిడిసిల్ల శివ కుమార్ ఆచార్యులు ఉపాధ్యక్షులుగా పబ్బ శివరాజ్ ఉప్పుల వినయ్ కుమార్ బజరంగ్దళ్ సంయోజక్ శ్రీమంతుల వివేక్ కార్యదర్శి కస్తూరి సాయిరాం సహాయ కార్యదర్శి వావిళ్ళ సాయికుమార్ సత్సంగ్ ప్రముఖ కాసాగని రాజు సహా సంయోజక్ నక్క సాయి తేజ సహ ప్రముఖ భయ్యా శ్రావణ్ గో సంరక్ష గోగు సందీప్ గా కమిటీ నిర్ణయించడం జరిగింది.

## 42 శాతం బిసి రిజర్వేన్లకు మద్దతుగా

# బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఆమోదం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** 42 శాతం బిసి రిజర్వేషన్ లకు మద్దతుగా బిజెపి ఎంఎల్ ఏ లు లు అసెంబ్లీలో తమ ఆమోదం తెలిపారని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. ఆదివారం బిజెపి కార్యాలయంలో సమావేశం నిర్వహించి ప్రభుత్వ విప్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బంద్ కు ఒకరోజు ముందు డిసిసిఅధ్యక్షులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో చేసిన ప్రెస్ మీట్ లో, బిజెపి ఈ బిల్లును అడ్డుకుంటుంది అని మాట్లాడారని మా ఎంపీ బండి సంజయ్ 42 శాతం రిజర్వేషన్ లో కేవలం బిసి లు మాత్రమే ఉండాలని 10 శాతం ముస్లిం లను మా బిసిలలో చేర్చకండి అని తన అభిప్రాయాన్ని ఎప్పుడో తెలిపారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు, బిసి నాయకులతో కలసి ఎవరిపైనా సమ్మె చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ బిల్లు చెల్లదు, పాత పద్ధతిలోనే ఎన్నికలు జరపండి అని మొట్టి కాయ వేసిన కోర్టు పైన ఉద్యమం చేస్తున్నారా? లేక రాజ్యాంగం ప్రకారం జీవో ఎలా ఇవ్వాలో తెలియని రేవంత్ రెడ్డి పైన చేస్తున్నారా అన్నారు. బిసి లను మభ్య పెట్టడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఇటువంటి పనులు చేస్తుందని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ పార్టీ చెప్తున రిజర్వేషన్ ప్రకారం మంత్రివర్గంలో 8 మంది బిసిలు మంత్రులుగా ఉండాలి? ఎంత మంది ఉన్నారన్నారు. మిగిలిన మంత్రుల స్థానాల కోసం ఆది శ్రీనివాస్ రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయగలరా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో బిసి నాయకులను కేవలం మీటింగ్ లలో పక్కన కూర్చోపెట్టుకుని ప్రజలను మభ్య పెట్టడం కోసమే ఉపయోగిస్తున్నారని విమర్శించారు. మీకు బీసీల పైన ప్రేమ ఉంటే బిసి విద్యార్థులకు రావాల్సిన 8000 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను ఎందుకు ఆపినారని ప్రశ్నించారు. డిక్లరేషన్ల పేరుతో అమలుగాని హామీలు ఇచ్చిన మీరు మళ్ళీ భారతీయ జనతా పార్టీ పైన నిందలు వేస్తున్నారనీ మండిపడ్డారు. సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, హరీష, తిరుపతి రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా బిసి అఖిలపక్ష కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/ముధోల్ :** బీసీలు రాజకీయంగా,లౌకికంగా అందరూ ఐక్యంగా ఉండాలనే ధ్యేయంతో ముధోల్ మండల బీసీల అఖిలపక్ష కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా ముధోల్ గ్రామ మాజీ సర్పంచ్ బోయిడి అనిల్,ఉపాధ్యక్షుడిగా సాపేవార్ కిష్టయ్య,గడ్డం సుభాష్,ప్రధాన కారదర్శిగా రావుల శ్రీనివాస్,సహా కార్యదర్శిగా పోలాస సుధాకర్,సలహాదారులుగా పోతన్న యాదవ్,రవికిరణ్ గౌడ్,మైత్రి సాయినాథ్,దత్తాత్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అఖిలపక్ష కార్యవర్గ ఎన్నిక అన్ని బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.కార్యవర్గ ఎన్నిక అనంతరం వారు మాట్లాడుతూ బీసీ ప్రజలు ఐక్యంగా ఉంటే సాధించేనిదంటూ ఏది ఉండదని పునరుద్ఘాటించారు.బీసీలందరూ చైతన్యం కావాల్సిన సమయం ఇది అందరూ ఏకతాటిపై ఐక్యంగ ఉంటూ తమకు కావాల్సింది ప్రతిదీ సాధించుకుందామని పిలుపునిచ్చారు.కార్యవర్గ సభ్యులను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న గడ్డం సుభాష్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.అదేవిధంగా కార్యవర్గ కార్యకలాపాల కోసం కార్యదర్శి అయిన యువ నాయకులు రావుల శ్రీనివాస్ 5 వేల రూపాయలను విరాళంగా అందించడం జరిగింది.మున్నూరు కాపు తాలూక మండల అధ్యక్షుడు రోళ్ల రమేష్,బీసీ కుల సంఘ నాయకులు తాటివార్ రమేష్,వరగంటి



జీవన్,విడిసి మాజీ అధ్యక్షుడు నారాయణ,దేవోజీ భూమేష్,ధర్మపురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా దండారి ఉత్సవాలు

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** దీపావళి పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని ఆదివాసి గ్రామాల్లో దండారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసులు ప్రత్యేక పూజలు చేస్తూ గుస్సాడి నృత్యలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఖానాపూర్ పెంబి మండలాల్లోని పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్తూ తమ గుస్సాడి నృత్యాలు ప్రదర్శిస్తూ ప్రత్యేక వేడుకలు చేశారు.ఆడిసారంగాపూర్,సింగపూర్,గోండ్ గుడా,పంగిడి గూడెం కోలంగుడా,మందపల్లి వంటి గ్రామాలలో ఉన్నటువంటి ఆదివాసులు దీపావళి తమకు ప్రత్యేకమైన పండగని ఈ దీపావళి పండుగ పురస్కరించుకొని గుస్సాడి నృత్యలతో కోలాటాలతో పండగ నిర్వహించుకోవడం జరుగుతుంది.పలు గ్రా మాలలో ప్రతి ఇంటికి వెళ్లి ముత్యాలను ప్రదర్శిస్తూ ఆదివాసుల ఔన్నత్యాన్ని తెలియజేశారు. పలు గ్రామాల ఆదివాసీలు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## వైద్య విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉత్తమ ర్యాంకులతో ఉచిత సీట్లు సాధించిన ఇద్దరు అమ్మాయిలకు జిల్లా కేంద్రంలోని నిర్మల్ నర్సింగ్ హోమ్ లో ఘనంగా సన్మానించారు.సారంగాపూర్ మండలం మలక్ చించోలి గ్రామానికి చెందిన శ్రీనివాస్,కడెం మండలం అంబారీపేట్ కు చెందిన కొప్పుల శ్రీనివాస్ లు ఇద్దరు స్థానిక నిర్మల్ నర్సింగ్ హోమ్ లోని డాక్టర్ దామెర రాములు వద్ద కాంపౌండర్లుగా పనిచేస్తున్నారు.ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో వీరి కుమార్తెలు హితశ్రీ,రిషిక లు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచిత సీటు సాధించారు.దీంతో స్థానిక నర్సింగ్ హోమ్ లో ఆదివారం డాక్టర్ దామెర్రాములు దంపతులు వారిని శాలువా,పూల బొకేతో సన్మానించారు.వైద్య విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రుల,జిల్లా రుణం తీర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ హోమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సంక్షేమ నిధి చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని కంటం, వన్నెల్ గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న సంపత్‌కు రూ. 26 వేలు, నస్రిన్‌కు రూ. 12 వేల చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, లోక హన్మాండ్లు అందజేశారు. కార్యక్రమంలో తుక్కన్న, గొల్ల రాజేశ్వర్, చిన్నయ్య, సాగర్, షరీఫ్, గంగాధర్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణంలోని 199899 ఎస్ఎస్సి మిత్ర బృందం సభ్యులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 98 99 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులందరూ పాల్గొని తమ బాల్యపు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే ఇప్పటికే పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన మిత్రబృందం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా మిత్రబృందం అధ్యక్షుడిగా తాళ్లపల్లి సురేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు బుక శ్రీనివాస్,Md షబ్బీర్,ప్రధాన కార్యదర్శి సంగెం సురేష్,కోశాధికారి సాధు సంతోష్,సలహాదారులు గంగాధరి మహేష్, చల్ల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరి కిరణ్ కుమార్, గౌరవాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్, మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.



## గోమాతకు దహన సంస్కారాలు



**ప్రజాపక్షం / హాజీపూర్ :** హాజీపూర్ మండలంలోని నమ్నూర్ పునరావాస కాలనీలో అత్తె శ్రీనివాస్ అనే రైతుకు చెందిన ఆవు ఆదివారం పాము కాటుతో మరణించింది. ఈ గోమాత మరణించడంతో కాలనీ వాసులు సంప్రదాయ పద్ధతిలో దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ ఆవు కాలనీలోని పలువురి గృహప్రవేశాలలో పూజలు అందుకుంది. గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపునకు గురైన నమ్నూర్ పాత గ్రామంలోని అభయాంజనేయ స్వామి విగ్రహాలను తరలించే సమయంలో ఈ ఆవుతో విగ్రహాలను కదిలించి ప్రత్యేక పూజలు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆవు పాము కాటుతో మృతి చెందిన సమాచారం తెలియగానే గ్రామస్థులు అంతా విషయాన్ని తెలుసుకొని సంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో నమ్నూర్ పునరావాస కాలనీ గ్రామస్థులు పాల్గొన్నారు.

## త్వరలోనే దండారి చెక్కులు అందజేస్తాం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివాసి గూడేలలో గుస్సాడీ నృత్యాలతో కోలాటాల నడుమ లింగట్ల గ్రామంలో దండారి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్,హాజరై మాట్లాడుతూ త్వరలోనే దండారి చెక్కులను అంజేస్తామని చెక్కుల విషయమై పాలనాధికారితో సంపరదించమని అన్నారు.గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు.గిరిజనుల పెద్ద పండగ దీపావళిని కుటుంబ సమేతంగా ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు.ఆయనతో పాటు నాయకులు తీత్ర నారాయణ సింగ్,ఆడే వసంతరావు,రాజశేఖర్ రెడ్డి,అందు సింగ్,పాల్గొన్నారు.

## దివంగత మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ విగ్రహా విష్కరణ

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలం బాధనకుర్తి గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ 60వ జయంతిని పురస్కరించుకొని విగ్ర ఆవిష్కరణ సోమవారం రోజున ఉంటుందని బిజెపి మండల అధ్యక్షుడు ఉపేందర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేష్,బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ వస్తారని,బాదం కుర్తి బ్రిడ్జి కోసం అసెంబ్లీలో మాట్లాడి పట్టుబట్టి బ్రిడ్జిని నిర్మించిన వ్యక్తి రాథోడ్ రామేష్ అని వారు చనిపోయిన ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఉమ్మడి కరీంనగర్,అదిలాబాద్ జిల్లాల ప్రజలకు ఎంతో మేలు చేశారని,అలాంటి వ్యక్తిని స్మరించుకోవడానికి భాదన్ కుర్తి గ్రామ ప్రజలు బ్రిడి నిర్మాణ జాపకార్థం రాథోడ్ రమేష్ విగ్రహం ప్రతిష్టించారని,ఇట్టి విగ్రహావిష్కరణకు ఖానాపూర్ మడలంలోని ప్రతి ఒక్కరు హాజరుకావాలని తెలిపారు.

## ఏదులాపురం తాకిన గాజుల పండగ

**ప్రజాపక్షం/నేరడిగొండ :** గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాలలో సమిష్టి కుటుంబాలు చిన్నాభిన్నమై మానవ సంబంధాలు దూరమైన సందర్భంగా ప్రకృతిని ప్రేమించకుండా మనుషుల మానవత్వాన్ని మరిచిపోయిన సందర్భంలో ఒక మానవ ప్రయత్నంగా నీకు నేను నాకు నీవు అంటూ కుల మతాలకు అతీతంగా జరుపుకునేదే గాజుల పండగ అని ఆదివారము లక్కంపూర్ గ్రామ మహిళలు బొంతల సీమకు గాజుల పండుగను పరిచయం చేసి తమ స్నేహాన్ని మరింత మహిళలకు చేరుకునే విధంగా ఉండాలని ఆకాంక్షించారు.లక్కంపూర్ గ్రామ మహిళలందరూ పాల్గొన్నారు.

